

ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
మంగళవారం । 19 । మార్చి । 2024 పేజీలు: 8

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు



నాంపల్లి,మార్చి,18(ప్రజా జ్యోతి):పార్లమెంటు ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో ఎన్ఫోర్స్మెంట్లో భాగంగా సోమవారం నాంపల్లి మండలంలో వివిధ గ్రామాలలో బెల్ట్ షాపులపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా మండలంలోని టి పి గౌరారం గ్రామానికి చెందిన భారతమ్మ బెల్ట్ షాపుపై నాంపల్లి పోలీసులు దాడి నిర్వహించారు. ఈ తనిఖీలో మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై బి లచ్చిరెడ్డి తెలిపారు. మంగళవారం అతనిపై బైండోవర్ చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజలను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



ప్రజావాణి కార్యక్రమంలో 9 పిర్యాదులు

సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 18(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పీ రాహుల్ హెగ్డే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి పిర్యాదుదారుల నుండి పిర్యాదు తీసుకుని పరిశీలించారు.ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 9 పిర్యాదులు రాగా ప్రతి పిర్యాదు దారునితో మాట్లాడి పిర్యాదులు సంభందిత అధికారులకు పంపించి పిర్యాదులు వేగంగా చర్యలు తీసుకోవాలని, బాధితులకు బరోసా కల్పించాలని ఎస్పి ఆదేశించారు. ఉద్యోగాలు, పధకాలు, బహుమతులు అంటూ అమాయక ప్రజలను ఆర్థికంగా మోసం చేసేవారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.ప్రజలు ఇలాంటి వారిని నమ్మవద్దు, ఉద్యోగాలు, పదకాలు, బహుమతుల వస్తాయంటే ఇతరులను ఎవ్వరినీ కూడా నమ్మి డబ్బు ఇవ్వవద్దు అని ఈ సందర్భంగా తెలియజేశారు.



## ప్లీజ్... రైతులను ఇబ్బంది పెట్టకండి

### మిల్లర్స్ సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మార్చి 18, (ప్రజాజ్యోతి): కాలం కలిసి రాక అల్లాడు తున్న రైతులను దయచేసి మిల్లర్లు ఇబ్బందులకు గురి చేయవద్దంటూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)కోరారు. సోమవారం పట్టణంలోని స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్లో మిల్లర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా లేక చెరువులు, బోర్లు అడుగంటి పోయాయని సాగునీరు అందక అనేక ఇబ్బందులు పడుతూ రైతులు పంట లు పండించారని అన్నారు. అన్ని కష్టాలను భరించి ధాన్యం అమ్ముకు నేందుకు వస్తే కొందరు మిల్లర్స్ రైతుల పట్ల కఠినంగా వ్యవహ రిస్తున్నారని, ధరలో కోత విధిస్తూ, ధాన్యం దిగుమతి చేసుకోకుండా పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేయటం తగదన్నారు. కొన్ని రైస్ మిల్లుల యజమానులు ధాన్యాన్ని వెంటనే దిగు మతి చేసుకుం టుండగా, కొందరు మాత్రం

..మిగతా 2లో






వాహన తనిఖీల్లో సొత్తు స్వాధీనం, పోలీసుల అదుపులో ముగ్గురు వ్యక్తులు

## మిర్యాలగూడలో 5.73 కోట్ల బంగారం పట్టివేత

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి

మిర్యాలగూడ, మార్చి 18, ( ప్రజా జ్యోతి ): ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినమొదటి రోజైన సోమవారం మిర్యాలగూడలో వాహన తనిఖీలలో 5.73 కోట్ల విలువైన బంగారం పట్టుబడింది. జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా మిర్యాలగూడ డీఎస్పీ కే రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ జి సుధాకర్, ఎస్ ఐ శ్రీనివాస్, సిబ్బంది వాహన తనిఖీలు జరుపుతుండగా ఈ క్రమంలో హైదరాబాద్ నుండి కోదాడ వైపు వెళ్తున్న బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా వాహనంలో సుమారు 13 కిలోల బంగారం ఉన్నట్లు గుర్తించారు. బంగారాన్ని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను హుటాహుటిన జిల్లా పోలీస్

..మిగతా 2లో

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### సెల్ఫోన్లను అనుమతించవద్దు

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

2



# ప్లీజ్... రైతులను ఇబ్బంది పెట్టకండి



**మొదటి పేజీ తరువాయి...**

రైతులను ఇబ్బంది పెడుతున్నారని రైతుగా, ప్రజాప్రతినిధిగా వారి చర్యలపై సహించేది లేదన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టే మిల్లులపై చర్యలు చేపడతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రంగా శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు మిర్యాలగూడ రైస్ మిల్స్ ఓనర్స్ తో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి –%దీూ=% గారు.. మాట్లాడుతూ ఈరోజు నుంచి మిర్యాలగూడలో ఉన్న ప్రతీ రైస్ మిల్స్ లో ధాన్యం కొనుగోలు చేయాలి, కేవలం కొన్ని మిల్స్ మాత్రమే కొనుగోలు చేయడం వలన రైతులు లైన్ లలో వెయిటింగ్ చేస్తూ చాలా ఇబ్బంది పడుతున్నారు... ధాన్యం కొనుగోలు చేయాలని మిల్స్ పై చర్యలు తీసుకుంటామని అన్నారు.. అలాగే గత రెండు సంవత్సరాలుగా వర్షాలు సరిగా లేక చెరువులు, బోర్లు ఎండిపోయి పంటకి సరైన నీరు అందక రైతులు చాలా నష్ట పోయారు కావున వారికి ధర విషయంలో కూడా రైతులకు లాభం చేకూరేలా చేయాలని అన్నారు..




## మిర్యాలగూడలో 5.73 కోట్ల

# బంగారం పట్టివేత

**మొదటి పేజీ తరువాయి...**

కేంద్రానికి తరలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. కాగా బంగారం షాపులకు సరుకును సప్లై చేసే ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థ బంగారంగా సమాచారం.ఖమ్మం,వరంగల్, కోదాడ తదితర ప్రాంతాల షాపుల్లో అందజేసేందుకు బయలుదేరినట్లుగా సమాచారం. తదుపరి విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను

# ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**సెల్ఫోన్లను అనుమతించవద్దు.**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 18(ప్రజాజ్యోతి):పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.సోమవారం ఉదయం సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ రోడ్లో గల కాకతీయ హై స్కూల్,వివేక వాణి విద్యా మందిర్ హై స్కూల్ లో ఉన్న పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.పదవ తరగతి పరీక్షలు రాసే పిల్లలకు ప్రశాంత వాతావరణ కల్పించాలని,పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ తెలిపారు.మొబైల్ ఫోన్లను పరీక్షా కేంద్రంలోనికి అనుమతి లేదని,ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాతే లోనికి పంపాలని,సెల్ఫోన్ అనుమతించవద్దని ఆదేశించారు.సోమవారం జరిగిన తెలుగు పరీక్షకు మొత్తం 11,943 మంది విద్యార్థులకు గాను 11,904 మంది విద్యార్థులు(99%) హాజరయ్యారని 39 మంది గైర్హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు.సోమవారం ఆకస్మికంగా పరిశీలించిన కాకతీయ హై స్కూల్ నందు 140 విద్యార్థులకు గాను 139 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని 1 గైర్హజరయ్యారని చీఫ్ చూపండి సిహెచ్ శ్రీహరి కలెక్టర్ కి వివరించారు.అలాగే వివేక వాణి విద్యా మందిర్ హై స్కూల్ నందు 180 మంది గాను 180 మంది పరీక్షకు హాజరయ్యారని చీఫ్ సూపర్డెంట్ రమణారెడ్డి కలెక్టర్కు తెలిపారు.పరీక్షా కేంద్రాలలో విద్యుదీకరణ త్రాగునీటి వసతి బెంజీల ఏర్పాటు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఇన్చార్జి ఎంఈఓ శైలజ,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం తొమ్మిదేళ్ల ఎదురు చూపులు

**కనుకరించని అధికారులు – ప్రజాప్రతినిధులు..**

**నారాయణ గూడెంలో తొమ్మిదేళ్ల క్రితం విద్యుత్తు సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధం..**

**గూడు నిర్మించుకుందామని కూడబెట్టుకున్న రూ. 4 లక్షలు అగ్ని కి హాహుతి..**

**తొమ్మిదేళ్లు గడిచిన ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపులు..**

**ఏడడుగుల బంధం పూరి గుడిసెలోనే జీవనం..**

**ప్రజా ప్రతినిధులు. అధికారుల వాగ్దానాలు నీటి బుడగలేనా?**





మునగాల మార్చి18 (ప్రజా జ్యోతి) : కోదాడ నియోజకవర్గం మునగాల మండలంలోని నారాయణ గూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గడ్డం కోటిలింగం. సైదమ్మ జీవనం కొనసాగిస్తున్నారు. అప్పన్న హస్తం కోసం తొమ్మిదేళ్లు గడిచిన కోటిలింగం. సైదమ్మ కుటుంబం కన్నీటి గాధ.. బతుకుదెరువు భారమై కుటుంబాన్ని పోషించలేక ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు. ఆరోగ్యం సహకరించక ప్రతిక్షణం మనోవేదనతో బాధపడుతున్న కోటిలింగం కుటుంబం దీనగాధను వారి కుటుంబ పరిస్థితులను చూసి మనసున్న ప్రజాప్రతినిధులు. అధికారులు ఆలోచన చేయండి. వారికి ఇచ్చిన వాగ్దానం ప్రకారం సాయం చేయమని కోరుకుంటున్నారు. వివరాలలోకి వెళితే గడ్డం కోటిలింగం కుటుంబం గ్రామంలో గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు 2015 డిసెంబర్ లో తన ఇంటి ఎదుట ఉన్న విద్యుత్ స్తంభంపై తీగలు విద్యుత్తు సర్క్యూట్ అయి గుడిసెతోపాటు ఇంట్లోనే సామాగ్రి. రూ. 4 లక్షల నగదు కాలి బూడిదయ్యాయి. గూడు కట్టుకుందామని పైసా పైసా కూడబెట్టిన సొమ్ము అగ్నికి ఆహుతి కావడంతో కోటిలింగం కుటుంబం వీధిన పడింది. అగ్ని ప్రమాదంలో గుడిసెలో ఉన్న 50 బస్తాల వరి ధాన్యం. భూమి పట్టాదార్ పాస్ పుస్తకం. ఆధార్ కార్డు లు. బట్టలు. వంట సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆనాటి ప్రభుత్వం నుంచి తమకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని అధికారులు. ప్రజాప్రతినిధులను వేడుకుంది కోటిలింగం కుటుంబం. హుటా హుటిన అధికారులు ప్రజాప్రతినిధులు ఇల్లు కట్టిస్తామని వాగ్దానాలు చేశారే కానీ అప్పటి నుండి పలకరించే నాధుడే కరువయ్యారు. ఇక ప్రభుత్వం సాయం చేస్తుందని ఆనాటి నుండి 9 ఏండ్లుగా ఆశగా ఎదురుచూస్తున్నారు కోటిలింగం దంపతులు. నాటి నుంచి నేటి వరకు అదే స్థలంలో మరో గుడిసె ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వర్షం వస్తే గుడిసెలో ఉండే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వంలోనైనా ఇల్లు కట్టిస్తారని ఆశగా తొమ్మిదేళ్ల నుంచి ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు. అధికారులు చొరవ తీసుకొని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు

# నాంపల్లిలో మొదటి రోజు పది పరీక్షలు ప్రశాంతం

నాంపల్లి,మార్చి,18(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైనాయి. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల పరీక్ష సెంటర్లో మొదటి రోజు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఆయా సెంటర్లో చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 160 మంది విద్యార్థులకు గాను 160




మంది హాజరైనట్లు, ఆదర్శ పాఠశాలలో 158 మంది విద్యార్థులకు 158 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపర్డెంట్లు జంగయ్య, రయిఫ్ ఉన్నిసా బేగం, డిపార్ట్మెంటల్ అధికారులు వెంకటయ్య, లింగయ్య తెలిపారు.మొదటి రోజు తెలుగు సబ్జెక్ట్ పరీక్ష పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించిన పిదప లోపలికి అనుమతిస్తున్నట్లు తెలిపారు.

# కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలి

: హుజూర్ నగర్ , మార్చి 18 (ప్రజా జ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీలుగా పనిచేస్తున్న కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ మార్కెట్ యార్డ్ సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కరోనా కష్టకాలం కూడా పౌరసరఫరాల శాఖ ఆదేశాలకు అనుగుణంగా హమాలీ కార్మికుల తమ ప్రాణాలు పణంగా పెట్టి నిత్యవసర సరుకులు సరఫరా చేశారని, వారిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగస్తులతో పాటు సమాన వేతనం



ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నందున రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సివిల్ సప్లై కార్మికులను ఫోర్త్ క్లాస్ ఉద్యోగస్తులుగా పరిగణించి అసెంబ్లీలో జీవో తీర్మానం చేసేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 6 గ్యారంటీలను అర్హులైనటువంటి ప్రతి పేద, మధ్యతరగతి కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, పించను పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క అర్హులకు ఇవ్వాలని నిజమైన లబ్ధిదారులకు ఇచ్చినప్పుడు ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమేస్త్రి భానోత్ సైదులు, చిన్న మేస్త్రి పండగ వెంకన్న, పొనుగోతు గోపి, బెల్లంకొండ రామ్మూర్తి, జెట్టి వెంకన్న, వెంకటాద్రి, జక్కుల మల్లయ్య, కోటేశ్వరావు, చక్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

హుజూర్ నగర్ , మార్చి 18 (ప్రజా జ్యోతి): : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ లింగగిరి వైద్యాధికారి డాక్టర్ పుష్పలత అన్నారు.సోమవారం వేపల సింగారంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో ఆమె మాట్లాడుతూ ప్రతి శుక్రవారం తప్పనిసరిగా నీటి తొట్లను ఆరబెట్టి వాడుకోవాలని, ఇంటి చుట్టుపక్కల పగిలిన కుండలు , జాడీలు, కూలర్లు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉన్నట్లయితే చికెన్ గున్యా, డెంగ్యూ వంటి వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని తెలియజేశారు. వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ ఉదయం 11 గంటల వరకు తమ పనులను ముగించుకొని ఇండ్లలో ఉండాలని సూచించారు. ఒకవేళ ఎండలో బయటకు వెళ్ళవలసి వస్తే తెల్లని టోపీలు, తువాల నెత్తిపై ధరించి వెళ్లాలని, ఎక్కువ నీటిని త్రాగాలని సూచించారు. వేపల సింగారం గ్రామంలో 32 రక్త నమూనాలను సేకరించి సూర్యాపేటలోని టీ హబ్ కు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణి, విలేజ్ సెక్రెటరీ గిరిజా కుమారి, ఆరోగ్య సిబ్బంది సావిత్రి, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డీఓ శ్రీనివాసులకు ఆత్మీయ సన్మానం



హుజూర్ నగర్ మార్చి 18 (ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ ఆర్డీవో గా ఇటీవల బాధ్యతల స్వీకరించిన శ్రీనివాసుల ను టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు అధికారులకు మధ్య సమన్వయంతో వ్యవహరించి ప్రజలకు నిత్యం అవసరమైన వార్తలను అందించాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేలా సహకారం అందించాలన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని వెల్లడించారు. పాత్రికేయులకు ఎప్పుడు ఎలాంటి సమాచారం అడిగిన తప్పనిసరిగా అందిస్తామని అన్నారు కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ప్రతినిధి వర్గం నరేందర్ రెడ్డి, దేవరం రామ్ రెడ్డి, పిల్లలమర్రి శ్రీనివాసరావు, బసవోజు శ్రీనివాసచారి, రావుల రాజు యాదవ్, ఇందిరాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ప్రశాంతంగా మొదలైన పది పరీక్షలు

మిర్యాలగూడ,మార్చి 18, ( ప్రజా జ్యోతి ):మిర్యాలగూడ పట్టణంలో సోమవారం12 పరీక్ష కేంద్రాల్లో పది పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. మిర్యాలగూడ పట్టణం, మండలంకు చెందిన 2,662 రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులలో 2,652 మంది పరీక్షలకు హాజరు కాగా 10 మంది విద్యార్థులుగైర్హాజరు అయ్యారు. ఒక నిమిషం నిబంధన సడలించడంతో విధార్థిని, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష కేంద్రాలకు వచ్చారు. పరీక్ష కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు విద్యార్థులను తనిఖీ లు



చేసి పంపారు. కాగా పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు యధావిధిగా తెరచి ఉండడం విశేషం. ఈ విషయానన్ని స్థానిక తహసీల్దార్ ఎన్. హరిబాబు దృష్టికి తీసుకెళ్లగా తెరచిన సెంటర్లను సీజ్ చేస్తామని, వాటిపై తగు చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులను కోరామని తెలిపారు.



# మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలి

## పదవులతో పార్టీ సేవకులకు న్యాయం

## డిసిసి ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ పారా. సీతయ్య

కోదాడ టౌన్ మార్చి 18( ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీకి తొలి నుంచి సేవలందించే వారిని గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతిలు వారికి న్యాయం చేస్తున్నారని కోదాడ మాజీ సర్పంచ్ డిసిసి ఉపాధ్యక్షులు పార.సీతయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్. జబ్బార్ ను రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా వారి నివాసంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి పాలూరి, సత్యనారాయణ, సైదా నాయక్, వెంకట్రావు, యాకుబ్, చింతలపాటి, శేఖర్ , భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా పంచాయతీ ఉపాధ్యక్షురాలు కే.సుజాత, సహాయకార్యదర్శిగా కే.వెంకటేశ్వర్లు

నిడమానూరు, మార్చి 18 (ప్రజాజ్యోతి):నల్లగొండ జిల్లా కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా కంచి సుజాత,జిల్లా సహయ కార్యదర్శిగా కనకరాజు వెంకటేశ్వర్లులను ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మ జిల్లా ఉపాధ్యక్షురాలు కంచి సుజాత ప్రస్తుతం మండలంలోని రాజన్నగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా జిల్లా సహయ కార్యదర్శిగా కనకరాజు వెంకటేశ్వర్లులు ప్రస్తుతం సూరేపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. అదేవిధంగా వారి ఎన్నికకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





## ప్రోటోకాల్ పాటించని నాయకులపై చర్యలు తీసుకుంటా

**ఉట్కూరి వేమన్ రెడ్డి కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు**



కొండ మల్లేపల్లి మార్చి 18 ప్రజాజ్యోతి : కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ప్రోటోకాల్ పాటించాలని ఎవరైతే ప్రోటోకాల్ పాటించరో వారు ఏ స్థాయిలో ఉన్న వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తానని ప్రతి ఒక్కరు గమనించుకోవాలని ఫ్లెక్సీలలో మరియు సామాజిక మాధ్యమాలలో పెట్టే పోస్టులకు నాయకులకు ప్రోటోకాల్ విధంగా ఫోటోలు పెట్టాలని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ కార్యకర్తల అభీష్టం మేరకే చేరికలు

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరిక**



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 18 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ కార్యకర్తల అభీష్టంమేరకే చేరికలు ఉంటాయని ఒకవేళ మెజారిటీ కార్యకర్తలు వ్యతిరేకిస్తే కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆరెస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన పోచంపల్లి మండలం మున్సిపాలిటీకి చెందిన పద్మశాలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తడక రమేష్, కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ యంపిటిసి కొట్టం కరుణాకర్ రెడ్డి, మైల అయిలయ్య, మాజీ వార్డ్ మెంబర్ కోయడ శ్రీనివాస్ గౌడ్,మద్ది మదుసూదన్ రెడ్డి,ఎలగందుల నర్సిమ్మ,ఎడ్ల లింగస్వామి,మాజీ సర్పంచ్ తింగల్ కార్ వెంకటేష్,మాజీ సర్పంచ్ ఆకుల శ్రీలతా మదుసూదన్,పెద్దల బాలయ్య,కొట్టం ప్రకాష్ రెడ్డి,కొట్టం వేమన్ రెడ్డి,కొట్టం శ్రీనివాస్ రెడ్డి,గుత్త శేఖర్,కొమరెల్లి ప్రతాప్ రెడ్డి మరియు 150మంది బీఆరెస్ నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు తడక వెంకటేష్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నరసింహ రెడ్డి డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవ రెడ్డి సామ మదుసూదన్ రెడ్డి,మోహన్ రెడ్డి గునిగంటి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా సాగుతున్న ప్రతిష్ట మహోత్సవాలు



కోదాడ టౌన్ మార్చి 18 (ప్రజా జ్యోతి): పట్టణంలో పునర్నిర్మించిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మూడవరోజు సోమవారం యాగశాల వద్ద ఏర్పాటుచేసిన 18 హోమగుండాల వద్ద దంపతులు యాగ కార్యక్రమాలను నిర్వహించారు వేద పండితులు తెల్లవారుజామునుండే విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. రుద్రాభిషేకం, రుద్రహోమం,విశ్వక్సేన పూజ,సుప్రభాతం,ప్రభంతా పారాయణం, వేద పారాయణం, క్షీరాధివాసం వంటి విశేష పూజలు ఘనంగా జరిపారు. దంపతులు పూజలో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు శ్రీరామచంద్రమూర్తి స్వామి వారు జగన్మోహిని అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మోహిని ఉత్సవాన్ని కనుల పండువగ నిర్వహించారు. అనంతరం విమాన శిఖరాలకు జలాభిషేకం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ప్రతిష్టా నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు





## కురుమ సంఘం మండల అధ్యక్షునిగా బండ పర్వతాలు

**బండ పర్వతాలను సన్మానిస్తున్న కురుమ సంఘం నాయకులు**



ఆలేరు, మార్చి 18, (ప్రజాజ్యోతి): ఆలేరు మండల కురుమ సంఘం అధ్యక్షునిగా బండ పర్వతాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఆలేర్ పట్టణంలో కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆలేరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన కుర్మ సంఘం అధ్యక్షుల సమక్షంలో జరిగిన ఎన్నికలలో ఉపాధ్యక్షునిగా బండి నాగయ్య ఎన్నికైనట్టు కురుమ సంఘం రాష్ట్ర నాయకులు పేరపు రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలం, మంగ నరసింహులు, జల్ది నర్సింలు, జూకంటి ఐలయ్య, బందెల విష్ణు, పత్తి వెంకటేష్, చిన్నం సిద్ధులు, జూకంటి ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షలలో ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు

ఆలేరు, మార్చి 18, (ప్రజాజ్యోతి): పదవ తరగతి వార్షిక పరీక్షలలో భాగంగా సోమవారం జరిగిన తెలుగు పరీక్షలలో 672 మంది విద్యార్థులకు ముగ్గురు గైరాజరయ్యారని అయ్యారని ఆలేరు మండల విద్యాధికారి జంగిటి కృష్ణ ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఆలేరు పట్టణంలోని మూడు పరీక్షా కేంద్రాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 240 మంది, జేఎంజె హైస్కూల్లో 239 మంది హాజరు కాగా, శ్రీ రామకృష్ణ విద్యాలయంలో 192 మంది విద్యార్థులకు 189 మంది హాజరయ్యారని తెలిపారు.




## వట్టివేళ్ల నీటిని అందించే చలివేంద్రం ఏర్పాటు

కోదాడ టౌన్ మార్చి 18( ప్రజా జ్యోతి) : ఆరోగ్యకరమైన ఆయుర్వేద మూలిక వట్టివేళ్లతో మంచినీటిని అందజేయడం అభినందనీయమని పట్టణ సీఐ రాము పేర్కొన్నారు సోమవారం పట్టణంలో పోలీస్ స్టేషన్ పక్కన వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు వేసవికాలంలో దాహార్తులకు నీరు అందించడమే కాక వట్టివేళ్లతో కలిపిన నీటిని అందించడం అభినందనీయమన్నారు యువత సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలన్నారు చలివేంద్రం ఏర్పాటు చేసిన వాసవి యూత్ క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కార్ంగుల అంజన్న గౌడ్ వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర కోశాధికారి గుడిగుంట్ల అఖిల్ వో రుగంటి నిఖిల్ సుజిత్ ప్రశాంత్ భరత్ రెడ్డి వశిష్ట వైశ్య సంఘ నాయకులు గరిన శ్రీధర్ రాయపూడి వెంకటనారాయణ వంగవీటి శ్రీనివాసరావు చల్లా లక్ష్మీ నరసయ్య బండారు శ్రీనివాసరావు సీనియర్ జర్నలిస్ట్ బాదే రాము తదితరులు పాల్గొన్నారు

## బిజెపితోనే దేశ అభివృద్ధి సాధ్యం

**నాయకులను ఉద్దేశించి మాట్లాడుతున్న కుమారస్వామి**



ఆలేరు, మార్చి 18, (ప్రజాజ్యోతి):భారతీయ జనతా పార్టీ తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి అన్నారు. సోమవారం ఆలేరులోని కమలమ్మ జనార్ధన్ గార్డెన్ లో బిజెపి పార్టీ నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా అంకిరెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మాస పేట రాజు గౌడ్, సూదగాని సురేష్, కంతి రవి, కార్యదర్శులుగా పరిదే కరుణాకర్, నేరెళ్ల రాజు, కార్యవర్గ సభ్యులుగా ఆయిల్ కృష్ణ, గంమల్ల రమా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భోగ శ్రీనివాస్, లక్ష్మి, జాలపు సురేందర్ రెడ్డి, తీరాల శంకర్, వడ్డేపల్లి కిషన్, పరశురాము, కిషోర్ సందీప్, దూడల నాగేష్, జి శంకర్, స్వామి, భరత్ కృష్ణ, హరి, మధు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

**వివిధ సమస్యల సత్వర పరిష్కారం**
**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు**






సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 18 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూం ను ప్రారంభించామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ బి.ఎస్.లత,సి.ఈ.ఓ అప్పారావు తో కలసి ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సెల్ నందు సి.విజిల్,1950 కాల్ సెంటర్,సువిదా పర్మిషన్స్,ఎన్ జి ఆర్ పి ఎస్ పోర్టల్ అలాగే పిడబ్ల్యుడి సాక్షమ్ యాప్ అందుబాటులో ఉంటాయని అన్నారు.జిల్లా ప్రజలు లోక్ సభ ఎన్నికల్లో పలు సమస్యలు జరిగే సంఘటనలు పై సత్వరమే పరిష్కార దిశగా సంబంధిత యాప్ ను అందుబాటులో ఉంచాని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కంట్రోల్ రూమ్ నందు సిబ్బందికి విడతల వారీగా విధులు కేటాయించామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ సుదర్శన్ రెడ్డి,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు,ఈ డి ఎం గఫ్ఫార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మోరిగాడి మైసన్న 12వ వర్ధంతి సభ కరపత్రాల ఆవిష్కరణ

**కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రైతు కూలి సంఘం నాయకులు**



ఆలేరు, మార్చి 18, (ప్రజాజ్యోతి): సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ మోరిగాడి మైసన్న 12వ వర్ధంతి సభను విజయ ప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తూ సోమవారం ఆలేరు పట్టణంలోని బస్టాండ్ వద్ద వర్ధంతి సభ కరపత్రాలను రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ బొమ్మ కంటి సిద్దిరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్నేవాడికి భూమి దక్కాలని, నిరుపేద, మధ్యతరగతి ప్రజల బతుకులు మార్పు రావాలని బాల్య దశ నుండే తన జీవితకాలం సుదీర్ఘంగా విప్లవోద్యమంలో పనిచేసిన కామ్రేడ్ మైసమ్మ అమరుడ య్యాడని, ఆయన చేసిన ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు గుర్తు చేయడానికి 12వ వర్ధంతి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు అధిక సంఖ్యలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు హాజరై వర్ధంతి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె యాదగిరి, టి శ్రీశైలం, టి చందర్ తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

మునగాల మార్చి 18 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, న్యూ ప్రజ్ఞా హై స్కూల్ పాఠశాలలో జరిగినటువంటి పదవ తరగతి పరీక్షా కేంద్రాలను స్పెషల్ ఆఫీసర్ (సీ.ఈ.ఓ) శిరీష పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాలలో



జరిగినటువంటి పరీక్షకు 267 మందికి విద్యార్థులకు గాను, 264 మంది విద్యార్థులు హాజరయ్యారని, 3 విద్యార్థులు హాజరు కాలేదని ఆమె తెలిపారు. వారితోపాటు మునగాల తాసిల్దార్ శ్రీ ఆంజనేయు లు, ఎంపీడీవో కే , రమేష్ దీన్ దయాల్, స్పెషల్ స్క్వాడ్, పోలీస్ సిబ్బంది, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన జిల్లా అడిషనల్ రెవెన్యూ అధికారి

మునగాల మార్చి 18 (ప్రజాజ్యోతి): మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నర్సరీని జిల్లా అడిషనల్ రెవిన్యూ అధికారి బి శిరీష (డి ఆర్ డీ ఏ)పరిశీలించారు. వేసవికాలం కావున మొక్కలకు ఉదయం సాయంత్రం నీరును పోసి పెంచాలని ఆమె అన్నారు. ఆమె వెంట కే.రమేష్ దీన్ దయాల్(ఎంపీడీవో), భూపాల్ రెడ్డి(ఎంపీఓ), శైలజ (ఏపీఓ), కృష్ణవేణి (ఫీల్డ్ ఆఫీసర్) ఉన్నారు.



## పరీక్షల వేళ ఒత్తిడిని ఓడిస్తే మీరే విజేత

**దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి**
**ఎంపీపీ కొండమల్లేపల్లి**



కొండ మల్లేపల్లి మార్చి 18 ప్రజా జ్యోతి: నేటి నుంచి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షల కేంద్రాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారిలో మనోధైర్యం నింపి ప్రతి ఒక్కరూ భయాన్ని వీడి పరీక్షలను మెరుగ్గా రాయాలని అలాగే పరీక్ష కేంద్రాలలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులతో కలిసి మాట్లాడిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు ఎండీ ఖదీర్, రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజి యూనివర్సిటీలో ఈ కామర్స్ విభాగంలో ప్రతిభ చాటిన విజేత డిగ్రీ కళాశాల విద్యార్థులు



మిర్యాలగూడ, మార్చి 18, ( ప్రజా జ్యోతి ): నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఈనెల 16న జరిగిన ఈ కామర్స్ యూనివర్సిటీ లెవెల్ కాంపిటీషన్లో మిర్యాలగూడ విజేత డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ తెలిపారు. నల్గొండలో నిర్వహించిన ఈ -కామర్స్ క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను సోమవారం సత్కారించారు. ఈ సందర్భంగా ధనుంజయ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వారిని అభినందిస్తూ భవిష్యత్తులో ఇదే విధంగా ప్రతిభ కనబరిచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఇటీవల కాలంలో వచ్చిన సెమిస్టర్ ఫలితాలలో కళాశాలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని, తమ కళాశాల గుర్తింపుకు కృషి చేసిన అధ్యాపక బృందానికి ధనుంజయ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం కే.మధు, కే.ప్రభాకర్, బి.జ్యోతి, ఎస్. సంధ్య, ఎస్.స్వప్న, బాలాజీ, స్వామి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే 'కుంభం'ను కలిసిన ప్రైయివేట్ డిగ్రీ,పిజి కళాశాల

**రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బి,సూర్యనారాయణ రెడ్డి**



భువనగిరి,మార్చ్ 18 (ప్రజాజ్యోతి): ఇటీవల జరిగిన ఎన్ని కల్లో తెలంగాణ ప్రైవేటు డిగ్రీ అండ్ పీజీ కళాశాలల నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన,యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జాగృతి విద్యాసంస్థల వ్యవస్థాప కులు డాక్టర్ బొజ్జ సూర్య నారాయణరెడ్డి సోమ వారం భువనగిరి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరా బాదులోని ఆయన స్వగృహంలో,మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయన ఎమ్మెల్యే కుంభంను,పూల మాల లు శాలువాలతో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైయివేటు,డిగ్రీ పీజీ కళాశాలల, యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా సకాలంలో విద్యార్థుల, స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం, విడుదల చేయక పోవడంతో ప్రైయివేట్ కళాశాలల యాజ మాన్యాలు అనేక ఇబ్బందులకు గురవు తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్యలను ముఖ్యమంత్రి,దృష్టికి తీసుకెళ్ళి వెంటనే పరిష్కా రం అయ్యేలా చూడాలని,ఆయన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ ముందుగా తెలంగా ణ రాష్ట్ర ప్రైయివేట్ డిగ్రీ, పిజి కళాశాలల నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవం గా ఎన్నికైన డాక్టర్ బి సూర్య నారాయణరెడ్డికి ప్రత్యేక శు భాకాంక్షలుతెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా,కళాశాలల యాజ మాన్యాలు ఎదుర్కొంటు న్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దృష్టికి తీసుకెళ్ళి త్వరలో అవి పరిష్కారమ య్యేలా తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# నేడు ఆలేరులో ప్రేమ సేవా సదనం ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన

**ప్రేమ సేవా సదనం డైరెక్టర్ ఎండి కుర్షిద్ పాషా.**



ఆలేరు, మార్చి 18 (ప్రజాజ్యోతి): నేడు ఆలేరులోని బస్ స్టాండ్ సమీపంలో ఉన్న కే వై ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 11.30 కు ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ, సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రేమ సేవా సదనం డైరెక్టర్ మొహమ్మద్ ఖుర్షీద్ పాషా తెలిపారు. సోమవారం ఆయన ఆలేరు లో మాట్లాడుతూ పారదర్శక పాలన, జవాబుదారీ తనం సమాచార హక్కు చట్టంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార ముఖ్య కమిషనర్ డా. వర్రే వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎం. ఏ. కరీం, సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డా.యర్రమాద కృష్ణా రెడ్డి, రాష్ట్ర మాజీ ప్రజాప్రతినిధులు సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ఆకవరం మోహనరావు తదితరులు హాజరు కానున్నారన్నారు. స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఆర్టీఐ కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఖుర్షీద్ పాషా పిలుపునిచ్చారు.

# బి సి హాస్టల్ వర్కర్ల నియామకం లో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలి

**ఎస్ఎఫ్ఐ ధర్నా**



మిర్యాలగూడ, మార్చి 18, ( ప్రజా జ్యోతి): బిసి సంక్షేమ హాస్టల్ వర్కర్ల నియామకంలో జరిగిన అవకతవకలు అక్రమాలపై విచారణ చేపట్టాలంటూ సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని బీసీ బాలికల వసతిగృహం ముందు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులుఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ లు మాట్లాడుతూ 62 మంది వర్కర్లను నియమించారని, ఏజెన్సీ నిర్వాహకుడు గోపాల్ రెడ్డి,సెక్షన్ ఆఫీసర్ వేణు,సహాయ బిసి సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి లు కుమ్మక్కై నూతనంగా ఉద్యోగాలలో చేరిన వారి వద్ద డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఈ అక్రమ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్, రమేష్, ప్రసన్న, రవి, అశోక్, వీరన్న, నాగ పుష్ప,కవిత, కళ్యాణి, భూమిక, సానియా తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల ప్రత్యేకం....

# భారతదేశ : భౌగోళిక స్వరూపాలు

నాంపల్లి,మార్చి,18(ప్రజా జ్యోతి): భారతదేశం చాలా విశాలమైనది. పూర్తిగా దక్షిణార్ధ గోళంలో ఉంది. దేశంలో 8లీ నుంచి 50లీ ఉత్తర రేఖాంశాల మధ్య,68 డిగ్రీల 97లీ తూర్పు అంశాల మధ్య విస్తరించి ఉంది. భారతదేశానికి 82 డిగ్రీల 30 నిమిషాల తూర్పు రేఖాంశాన్ని ప్రామాణిక రేఖాంశాలు పరిగణిస్తారు. ఐఎస్టి ఇండియన్ స్టాండర్డ్ టైం దీనినే ఆధారంగా తీసుకుంటారు. గ్రీనిచ్ ప్రామాణిక కాలానికి ఐదున్నర గంటలు భారత్ ముందుగా ఉంటుంది. ప్రపంచ భూభాగమంతా రెండు ప్రధాన భూ ఖండాల నుంచి ఏర్పడ్డాయి. అవి అంగార భూమి ( లారేసియా) గోండ్వానా భూమి. భారతదేశ ద్వీపకల్పం గొండ్వానా భూమిలో ఉంది. 20 కోట్ల సంవత్సరాల క్రితం గోండ్వానా భూభాగం ముక్కలుగా విడిపోయి భారతదేశం ద్వీపకల్పం ఈశాన్య దిశగా ప్రయాణించి చాలా పెద్దవైన యూరేసియా అంగార భూమితో ఢీకొంది. ఇలా ఢీకొనడం వల్ల తీవ్ర ఒత్తిడి వల్ల లక్షల సంవత్సరాల క్రమంలో ముడతపడే ప్రక్రియ వల్ల పర్వతాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు మనం చూస్తున్న హిమాలయాలు ఈ ప్రక్రియ వలన ఏర్పడినవే..

**ముఖ్యమైన భౌగోళిక స్వరూపాలు**

1.హిమాలయాలు

2.గంగా సింధు మైదానం 3.ద్వీపకల్ప పీఠభూమి

4.తీర ప్రాంత మైదానాలు 5.ఎడారి ప్రాంతం దీవులు

6.దీవులు

హిమాలయాలు: హిమాలయ పర్వతాలు ఒక చాపం వలే పడమర నుంచి తూర్పుకి 2,400 కిలోమీటర్ల పొడవున విస్తరించి ఉన్నాయి. అన్నింటికంటే ఉత్తరాన ఉన్న పర్వత శ్రేణి ఉన్నత హిమాలయాలు లేదా హిమాద్రి అంటారు.హిమాద్రికి దక్షిణాన ఉన్న పర్వతశ్రేణిని నిమ్న హిమాలయాలు అంటారు. హిమాలయాలలో అత్యంత ఎత్తైన శిఖరం ఎవరెస్ట్ శిఖరం(8848), భారతదేశంలో అత్యంత ఎత్తైన శిఖరం కె2 గాడ్విన్ ఆస్టిన్, కారకరం శ్రేణి కలదు. హిమాలయాలలో జమ్ము ప్రాంతంలో జమ్ము కొండలని ,అరుణాచల్ ప్రదేశ్ లో మిస్మి కొండాలని, అస్సాంలో కచార్ రకరకాల పేర్లతో పిలుస్తారు. నిమ్న హిమాలయ, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా డూన్ అంటారు.




**గంగా సింధు నది మైదానం**

మూడు హిమాలయ నదులైన గంగా,సింధు, బ్రహ్మపుత్ర నదులు కలవు. ఈ నదులను జీవ నదులు అని అంటారు. పశ్చిమ భాగం హిమాలయాల నుంచి ప్రవహించే సింధునది దాని ఉపనదులైన జీలం, చీనాబ్ ,రావి, బియాస్,సట్లెజ్ లతో ఏర్పడింది. ఈ ప్రాంతంలో సారవంతమైన అంతర్వేదులు అత్యధికంగా ఉన్నాయి. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని అంతర్వేది అంటారు. గులకరాళ్ళతో కూడిన సచిద్ర మండలాన్ని బాబర్ అంటారు. చిన్న నదులు వాగులు దీని కింది నుండి ప్రవహించి కింది ప్రాంతంలో మళ్ళీ బయటకు ప్రవహిస్తాయి. దీనివల్ల చిత్తడి నేలలు ఏర్పడతాయి. దీనినే ఇక్కడ టేరాయి ప్రాంతం అంటారు.

**ద్వీపకల్ప పీఠభూమి**

భారతదేశ పీఠభూమిని దానికి మూడు వైపులా సముద్రాలు ఉన్నాయి. కాబట్టి ద్వీపకల్ప పీఠభూమి అని కూడా అంటారు. ఇక్కడ ప్రధానంగా పురాతన స్ఫటికాకార, కఠినమైన అగ్ని శిలలు, రూపాంతర శిలలు ఉంటాయి. ఈ పీఠభూమి తూర్పు వైపుకి కొద్దిగా వాలు కలిగి ఉంది. ఈ పీఠభూమి దక్షిణ అంచుగా కన్యాకుమారి ఉంది. ద్వీపకల్ప పీఠభూమిని ప్రధానంగా రెండుగా విభజిస్తారు. 1.మాల్వా పీఠభూమి,2. దక్కన్ పీఠభూమి నర్మదా నది దక్షిణాన ఉన్న త్రిభుజాకార ప్రాంతాన్ని దక్కన్ పీఠభూమి అంటారు.

మిగతాది రేపటి సంచికలో....

# కోలలతో విద్యార్థుల సందడి



నాగారం మార్చి 18. ప్రజా జ్యోతి. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో విద్యార్థులు కోలాలతో చప్పట్లతో ఇంటి ఇంటికి తిరుగుతూ సందడి చేస్తున్నారు. హెూలీ పండుగ ముందు 9 రోజులు చిన్న పిల్లలు కోలలు కొట్టుకుంటూ ఇంటింటికి తిరుగుతారు. అదే సంస్కృతిలో భాగంగా గ్రామ గ్రామాన సాయంత్రం సందడి వాతావరణం నెలకొంది. పనిగిరి గ్రామంలో కోలలతో సాయంత్రం నుండి నైట్ వరకు సందడి వాతావరణం చోటు చేసుకుంటుంది. కాముని దహనం నిర్వహించి హెూలీ పండుగను పిల్లలు పెద్దలు, ప్రజలు ఘనంగా నిర్వహిస్తారు

# టెన్త్ విద్యార్థికి తృటిలో తప్పిన పెను ప్రమాదం



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 18 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు మరికాసేపట్లో ప్రారంభం అవుతున్న తరుణంలో జడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలోని బిల్డింగ్పై ఉన్న గదిలో తన నంబర్ ఉందని తెలిసి గౌతమి స్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి మనోజ్ఞ మేట్లపై నుండి పైకి ఎక్కింది. పైన కోతులు ఒక్కసారిగా చుట్టుముట్టి తనను కరవడానికి ప్రయత్నించగా ఏమి తోయలేని స్థితిలో మనోజ్ఞ బిల్డింగ్ పై నుంచి ఒక్కసారిగా కిందికి ధూకింది అదృష్టవశాత్తు ఎలాంటి గాయాలు కాకపోవడంతో బాలికకు పెను ప్రమాదం తప్పింది. వెంటనే పాఠశాల సిబ్బంది పోలీసులు చేరుకొని కోతులను తరిమికొట్టారు. వెంటనే విద్యార్థినిని సపరి చర్యలు చేసి ప్రభుత్వ డాక్టర్లు వచ్చి అమ్మాయిని పరిశీలించి పరీక్ష కోసం తరగతి గదిలోకి పంపించారు.

# రాజపేట మండల బిజేపి అధ్యక్షునిగా దాచేపల్లి రాజు ఎన్నికయ్యారు




రాజపేట మార్చి 18(ప్రజా జ్యోతి) భారతీయ జనతా పార్టీ రాజాపేట మండల నూతన అధ్యక్షుడిగా. నియమితులైన . దాచేపల్లి రాజు కు నియామక పత్రాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ చేతుల మీదుగా. అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ మరియు పాల సెంటర్ చైర్మన్ గాండ్ల నర్సింగరావు ఓబీసీ మోర్చా కార్యదర్శి చలమల్లపల్లి లక్ష్మణ్. రేణికుంట ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి. చల్లూరు ఉపసర్పంచ్ శ్రీనివాస్. బిజెపి జిల్లా గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్. సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి. మాజీ అధ్యక్షుడు మాజీ అధ్యక్షులు బాల్రెడ్డి గవ్వల సిద్దేశ్వర నెమిలి సర్పంచ్ మేకల రమేష్. కస్తూరి మాధురి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి. మండల మహిళా అధ్యక్షురాలు రాణి. జన సిద్ధులు చిగుళ్ల వీరయ్య చింతం వేణు. వేముల శ్రీనివాస్. గణేష్ నాయక్ రమేష్ నాయక్.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# శోభాయమానంగా వెంకటేశ్వర స్వామికి లక్ష పుష్పార్చన

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 18 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని కనుముక్కుల గ్రామంలోని శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఏకవిశంతి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఆలయ నిర్మాణ కర్తలు జడ్పీటీసీ కోట మల్లారెడ్డి పుష్పలత ఆధ్వర్యంలో హెూమం బలిహారణం లక్ష పుష్పార్చన విశేష అరగింపు తీర్థ ప్రసాద వితరణ హనుమంతుని సేవ కార్యక్రమంలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

## ఇలవైకుంఠపురాన్ని తలపిస్తున్న సంకల్ప సిద్ధి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం



రాజపేట, మార్చి 18 (ప్రజాజ్యోతి) రాజపేట మండలంలోని రేణికుంట గ్రామ రెవెన్యూ పరిధిలో ఆలయ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చక స్వాములు వేణుగోపాల దీక్షలు, చెన్నై కి చెందిన డాక్టర్ ఎం ముత్తు బట్టర్, తిరుపతి ప్రఖ్యాత ఆగమశాస్త్ర విశ్లేషకులు శ్రీనివాస దీక్షితులు, చిన్న తాతపూడి వాస్తవ్యులు బిక్కవోలు కేశవాచార్యులు, గౌతమ్ కృష్ణ, ఆలయ మార్గదర్శకులు సిద్దిపేట బ్రహ్మభట్ల శ్రీనాథ శర్మ సిద్ధాంతి ల పర్యవేక్షణలు, వేద మంత్రోచ్చారణల మధ్య ఈ విశేష తంతు కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ జిల్లాలలోని వేలాది మంది భక్తజనులు శ్రీ స్వామి వారి నామస్మరణతో జయ జయ ద్వారాలు చేయగా పరిణయ మహోత్సవ కార్యక్రమం శాస్త్రోక్తంగా, సాంప్రదాయ బద్ధంగా, అత్యంత భక్తిశ్రద్ధల తో శోభయమానంగా జరిగింది. ఆలయ ట్రస్ట్ సభ్యులు కూర కళ్యాణి బద్రీనాథ్, కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, సూది రెడ్డి కళావతి నాగిరెడ్డి, గొట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి శ్రీనివాసరావు ఇతర భక్తులు పాల్గొన్నారు. వివా మహోత్సవ కార్యక్రమం అతి ముఖ్య ఘట్టాలైన విశ్వక్సేన ఆరాధన, సంకల్పం, పుణ్యాః వాచనమ్, వరపూజ, నూతన పట్టు వస్త్రాలు సమర్ప, మధుపరకం, పాద ప్రక్షాలన, గోదానం, జీలకర్ర బెల్లం సమర్పణ, మంగళ్య ధారణ, జంధ్యం ఉపవితం, కన్యాధానం, పూల మాలల అలంకరణ, నివేదన, తాళంబ్రాలు, వడిబియ్యం సమర్పణ, తీర్త ప్రసాదం వితరణ, అన్నదానం కార్యక్రమాలు జరిగాయి.

అభిజిత్ లగ్నంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. కళ్యాణంలో కూర్చున్న దంపతులు శేష వస్త్రాలు అందజేసే సత్కరించారు. వ్యక్తప్రసాదాలు అందజేశారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా మంటపాన్ని పూలమాలలు విద్యుత్ దీపాలు పచ్చని తోరణాలతో అలంకరించారు.శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామస్మరణతో ప్రాంతమంతా మార్మోగింది.

# మినివాటర్ కూలర్‌ను బహూకరించిన బ్యాంక్ ఆఫ్ బరోడా



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 18 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయ నందు ప్రజావాణి హల్ కు మిని వాటర్ కూలర్ ను సూర్యాపేట పట్టణ బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖ వారు బహూకరించారు. ప్రజావాణి హల్ నందు వాటర్ కూలర్ ను ఎస్పి ప్రారంభించి. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా సూర్యాపేట శాఖ వారిని అభినందించారు,ఇది ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే పిర్యాదు దారులకు, కార్యాలయానికి వచ్చే సిబ్బందికి చాలా ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు,ఏ ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఆర్ఐలు నారాయణ రాజు, నర్సింహ, బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప సిద్ది శ్రీ వేంకటేశ్వర స్వామి కీ ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల

రాజపేట, మార్చి 18 (ప్రజా జ్యోతి): రాజపేట మండలంలోని రేణికుంట రెవెన్యూ గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సోమవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు డప్పు చప్పులతో వేదమంత్రోచ్చారణలతో ఘన స్వాగతం పలికారు.ఆలయంలో ప్రాణ ప్రతిష్ట మూర్తిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో అష్టోత్తర పూజలు చేసిన అనంతరం



నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఆలయ ముఖమండపంలో వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించగా, ట్రస్ట్ సభ్యులు శ్రీ స్వామివారి నమూనా విగ్రహాన్ని అందజేసి సత్కరించారు. ఆలయ ప్రాంగణాన్ని ఆలయ నిర్మాణాన్ని పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. బిర్ల ఐలయ్య వెంట ఆలయ ట్రస్ట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌కు సత్కారం

రాజాపేట మార్చి 18 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా గిరిజన కాంగ్రెస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆదివాసి రాష్ట్ర అధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్ కి గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్స్ కార్పొరేషన్ చైర్మన్ నియకమైన సంధర్భంగా తన నివాసంలో కలిసి ఘనంగ సన్మానించారు. యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఎస్ టీ సెల్ అధ్యక్షులు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలిచి. దేశ భావి ప్రధాని రాహుల్ గాంధీ గారి భారత్ జోడో యాత్ర లో కాశీ నుండి కన్యాకుమారి వారకు తన వెంట ఉండి యత్రని విజయవంతం చేయడంలో తను ఎంతో కృషి చేశారన్నారు. 20సం,,రాలు తండాలు గ్రామ పంచాయితీ కోసం పోరాటం చేసి ఏర్పాటు చేసేవరకు ఉద్యమం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఈ పదవీ నియమించిందని, తెలంగాణ గిరిజన పక్షాన సి.యం.రేవంత్ రెడ్డి కి మరియ మంత్రి వర్గానికి.మా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల.ఐలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆదివాసి గిరిజన సెక్రటరీ రాజు నాయక్ . అన్ని మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు . మాన్య నాయక్ క్రాంతి నాయక్ . పాట్టు నాయక్. నరసింహ నాయక్. రాజేందర్ నాయక్. రమేష్ నాయక్ .తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపోందిస్తాయి

## నిడమనూరు జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, ఎంపిటిసి ముల్క సుగుణ శ్రీనివాస్ రెడ్డి

## ఎర్రబెల్లిలో ప్రారంభమైన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నిడమనూరు, మార్చి18(ప్రజాజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపోందిస్తాయని నిడమనూరు జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి అన్నారు. ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతరలో భాగంగాఎర్రబెల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం(మార్చి18 నుంచి 20 )వరకు ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు పగిళ్ల శివ తెలిపారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిడమానూరు జెడ్పీటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి,శ్రీలింగమంతులస్వామి ఆలయ కమిటి చైర్మన్ మశిముక్కుమట్టయ్యలు ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీలింగమంతులస్వామి ఆలయ కమిటి చైర్మన్ మశిముక్కుమట్టయ్య , జెడ్పీటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డిమాట్లాడుతు శ్రీలింగమంతుల స్వామి జాతర రెండేళ్ళకోసారి జరిగే జాతర మార్చి 23,24,25,26వరకు నాలుగు రోజుల పాటు జరుగనున్నది. అదేవిధంగా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని దోహదం చేస్తాయని జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో ఎర్రబెల్లి ఎంపిటిసి ముల్క సుగుణ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి, సిద్దునూరి వెంకటేశ్వర్లు, దేవస్థాన కమిటీ చైర్మన్ మశిముక్కు మట్టయ్య ,నాగార్జునసాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఐతగోని మధు, నిడమనూరు మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి మెరుగు శ్రీను ,పిఈటి సభ్యులూ, ఆర్గనైజింగ్ సభ్యులు పగిళ్ల శివ,దూసరి మహేష్ గౌడ్,కొండల్ ,మల్లికంటి కోటేష్ ,జక్కలి లింగయ్య,మశిముక్కురవి, నర్సయ్య ఎర్రబెల్లి గ్రామ ప్రజలు , యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు చేయని మిల్లులపై చట్టపరమైన చర్యలు -జెసి శ్రీనివాస్

మిర్యాలగూడ, మార్చి 18, ( ప్రజా జ్యోతి): ధాన్యం కొనుగోలు చేయని మిల్లులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో మిల్లర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ లో 87 మిల్లులకు గాను 65 మిల్లు మాత్రమే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తున్నాయని, మిగిలిన మిల్లులు కొనుగోలు చేయట్లేదని తెలిపారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయని మిల్లులపై ఫిర్యాదులు అందిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులను ఎట్టి పరిస్థితుల్లోను ఇబ్బంది పెట్టకూడదని, మిల్లెకు ధాన్యంలోడు రాగానే శాంపిల్ వెరిఫై చేసి వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. ధాన్యానికిసరైన రేటు అందజేయాలని,రైస్ మిల్లులో పనిచేసే సిబ్బంది, మిల్లర్స్ రైతులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. తేమశాతం, తాలు ఉందంటూ, రంగు మారింది అంటూ రకరకాల కొర్రీలు పెట్టి రేటు తగ్గించవద్దని ఆదేశించారు. రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక టీం ను ఏర్పాటు చేశామని, ధాన్యం కొనుగోలు




నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, సివిల్ సప్లై మేనేజర్ నాగేశ్వరరావు,డి. టి జావీద్, ఆర్ ఐ సురేందర్ సింగ్,మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కర్నాటి రమేష్,రంగా శ్రీనివాస్,వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

---

# గరిడేపల్లిలో మాయ జ్వరాలు

## జ్వరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి - వైద్యాధికారి నరేష్

## ఇంటింటికీ వైద్య బృందం

## గరిడేపల్లిని పట్టి పీడిస్తోన్న జ్వరం

## 43 మంది సిబ్బందితో 1370 ఇళ్ల తనిఖీ

గరిడేపల్లి మార్చి 18(ప్రజా జ్యోతి): మండల కేంద్రమైన గరిడేపల్లిలో ప్రజలు పలు రకాల జ్వరాల బారిన పడుతున్నారు. జ్వరం వచ్చిన రోజుల తర్వాత తీవ్ర కీళ్ల నొప్పులు, చేతులు, నడుము, కాళ్ల నొప్పులతో గ్రామస్తులు అల్లాడిపోతున్నారు. పరిస్థితిని తెలుసుకున్న గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వైద్యాధికారి డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో 43 మంది వైద్య సిబ్బంది. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లతో ఇంటింటి సర్వే నిర్వహించారు. దాదాపు 8 మందితో బ్యాచ్ని ఏర్పాటు చేసి గరిడేపల్లిలో 1370 ఇళ్లకు మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో వెళ్లి కుటుంబ సభ్యుల పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతవారం కూడా స్థానిక ఎస్సీ కాలనీ, గౌడ్ బజార్లో వైద్య శిబిరాలు నిర్వహించామన్నారు. ప్రస్తుతం జ్వరపీడితులు చాలా మంది ఉన్నారని, జ్వరం తగ్గిన తర్వాత నొప్పులతో బాధపడుతున్నారని తెలిపారు. బాధితులందరికీ స్థానిక పంచాయతీ. కార్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొన్ని వీధుల్లో కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయని అన్నారు.ప్రస్తుతం చాలా మంది జ్వరాలతో బాధపడుతున్నారని, జ్వరాలు తగ్గిన





తర్వాత చాలా మంది నొప్పులతో బాధపడుతున్నారని తెలిపారు. బాధితులందరికీ స్థానిక పంచాయతీ. కార్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొన్ని వీధుల్లో మురుగు కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయని, వాటిని శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కొన్ని 'మురుగు కాలువల నుండి తాగునీటి పైపులను వెంటనే తొలగించి బయట నుంచి తాగునీటి పైపులను వేసితాగు నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలోని ప్రజలు కూడా ప్రతి ఇంట్లో మంచినీళ్లను వేడి చేసి చల్లార్చి తాగాలని సూచించారు. ఇలా కొద్దిరోజుల పాటు తాగడం వల్ల అనేక రోగాల నుంచి బయటపడవచ్చని అన్నారు. గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తపరీక్షలు జరుగుతాయని, ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తే అవసరమైన రక్తపరీక్షలు ఉచితంగా చేయిస్తామన్నారు. జ్వర పీడితులకు ఉచితంగా వైద్యం అందించడంతో పాటు మందులు అందజేస్తున్నామని అన్నారు. రోజూ సుమారు 50 నుంచి 70 మంది రోగులు ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను గరిడేపల్లి గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం జ్వరంతో బాధపడుతున్న 7 మంది రక్త నమూనాలను సేకరించినట్లు తెలిపారు.వాటి ఫలితాలు రాగానే అవసరమైన వైద్యం అందజేస్తామని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులు ప్రతిరోజు తాగునీరు పుష్కలంగా తాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశా వాలంటీర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.